# కర్నూలు | నంద్యాల వార్త

22 జనవరి , 2025 బుధవారం పేజీలు 4


## జాతీయ రహదారుల భూసేకరణను.. పూర్తి చేయండి

**నంద్యాల, జనవరి 21, ప్రభాతవార్త ప్రతినిధిః**
రాష్ట్రంలోని వివిధ జాతీయ రహదారుల ప్రాజెక్టుల నిర్మాణం, విస్తరణకు అవసరమైన భూసేకరణను పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లు మరియు రిది లతో పాటు రెవెన్యూ, అటవీ, గిళి తీ, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. జాతీయ రహదారుల వంటి ప్రాధాన్య రహదారుల నిర్మాణం, విస్తరణకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి సంబంధిత నిర్మాణ సంస్థలకు సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, జేసీలను ఆదేశించారు. అనంతరం జిల్లాల వారీగా కలెక్టర్లు, జేసీలతో జాతీయ రహదారులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, అటవీ అనుమతులపై సీఎస్ విజయానంద్ సమీక్షించారు. భూసేకరణకు సంబంధించి నిబంధనల ప్రకారం రైతులకు పరిహారం అందించాలని, భూసేకరణ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసి ఆయా నిర్మాణ సంస్థలకు ఇవ్వాలని స్పష్టం చేశారు. రెవెన్యూ, అటవీ, టీఆర్‌అండ్‌బీ, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ హైవేస్ మినిస్ట్రీ ఆఫ్ అధికారులు సమన్వయంతో పనిచేసి సకాలంలో పలు సమస్యలను పరిష్కరించాలని విజయానంద్ సూచించారు.

## చంద్రబాబు కృషితో విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా

**– టిడిపి జిల్లా అధ్యక్షుడు పి తిక్కారెడ్డి**

**కర్నూలు హాస్పిటల్, జనవరి 21, ప్రభాతవార్తః**
విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుగా సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను గత వైసీపీ ప్రభుత్వం నష్టాలను బూచిగా చూపి విక్రయించేందుకు తన అనయాయులకు భూములు కట్టబెట్టెందుకు జగన్‌మోహన్‌రెడ్డి కుట్ర చేశారని అయితే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర ్భంగా టిడిపి ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇద్దరు కూడ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకుంటామని ప్రజలకు ఇచ్చిన హామిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని ఒప్పించి రూ.11,400 కోట్ల నిధులు మంజూరు అయ్యేలా కృషిచేశారని టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి పేర్కొన్నారు. ఈసందర ్భంగా పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, వై నాగేశ్వర్‌రావు యాదవ్, కే నాగేంద్ర,ఎస్ ముంతాజ్‌లతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఉత్తరాంధ్రనే కాక యావత్ ఆంధ్రప్రదేశ్ మణిహారం విశాఖ ఉక్కుకార్మాగారమని వేలాది మంది తెలుగు వారి పోరాటాల ఫలితంగా సాధించుకున్నార న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేవలం ఉత్తరాంధ్రనే కాక రాయలసీమను రతనాల సీమగా మార్చాలన్న సంకల్పంతో ముఖ్యంగా కర్నూలు జిల్లాను పారిశ్రామిక కారిడార్‌గా అభివృద్ధి చేస్తున్నారని అలాగే రైతుల కష్టాలను గట్టెక్కించేందుకు సాగు, తాగునీటి ప్రాజెక్టులను తీసుకువచ్చా రని ప్రస్తుతం పోలవరం, బనకచర్ల కోసం కృషిచేస్తున్నారని తెలిపారు. వైసీపీ తప్పుడు కూతలతో ఎంత ప్రచారం చేసినా వారి మాటలను ప్రజలు విశ్వసించరన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రవికుమార్, డి జేమ్స్, పెరపోగు రాజు, షేక్షావలి, బజారప్ప, తదితరులు పాల్గొన్నారు.

# అంతా.. మా ఇష్టం..!

- రెవిన్యూ, మునిసిపల్ అధికారుల చర్యలేవి.?
- నిబంధనలకు విరుద్ధంగా..!
- అనుమతులపై రెవిన్యూ అధికారులకు పూర్తి సమాచారం తెలియదటా..?

**"ఎమ్మిగనూరు పట్టణ శివారు, మండల రెవిన్యూ పరిధిలోని పలు ప్రాంతాల్లో వ్యవసాయ భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా బటీల్లఉ నిర్వహిస్తున్నారు. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములకు వినియోగిస్తే నాలా పన్ను చెల్లించాల్సిఉంటుంది. వ్యాపారులు పన్నుల చెల్లింపును పట్టించుకోవడం లేదు. కాలుష్య నియంత్రణ, భూగర్భ జల వనరులు, పంచాయతీలు, కార్మిక శాఖ, విద్యుత్ శాఖ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కొందరు ఏలాంటి అనుమతులు లేకుండానే వ్యాపారులు సాగిస్తున్నారు. వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కుతూ చెరువులు, వాగులు, ప్రభుత్వ స్థలాల నుంచి ఇటుకలకు అవసరమైన మట్టిని సేకరించి .. నేడు సమస్యల్లో చిక్కుకోవడం జరిగింది. ప్రభుత్వానికి ఏలాంటి రాయల్టీ చెల్లించడం లేదని తెలుస్తోంది. దాదాపు లక్షలు విలువ చేసే మట్టిని ఇటుకల బట్టీలకు తరలిస్తున్నారనే ఆధారాలు కూడా ఉన్నాయి. దీంతో పాటు అటవీ ప్రాంతం నుండి కట్టెలను సేకరించి ఇటుకలను కాల్చడానికి వినియోగిస్తున్నట్లు సమాచారం. కొన్ని ఇటుకల బట్టీలు రోడ్డు పక్కనే ఏర్పాటు చేసుకోవడంతో ఇటుకలను కాల్చేటప్పుడు వచ్చే పొగ,దుమ్ము వల్ల వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురైన సంఘటనలు కూడ చోటు చేసుకుంటున్నా రెవిన్యూ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజా సంఘాల నాయకుడు మండిపడుతున్నారు."**

**ఎమ్మిగనూరు క్రైం, జనవరి 21 ప్రభాతవార్త:**
– మనల్ని ఎవరు ఆపేది.?
ఎమ్మిగనూరు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పుట్టగోడుగుల్లా వెలసిన ఇటుకల బట్టీల నిర్వహకులు మనల్ని ఎవరు ఆపేది..? అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఇటుక దందా ఇష్టారాజ్యం అనే కథనం వార్త దినపత్రి కలో గత సంవత్సర క్రితం మార్చి 14వ తేదిన ప్రచురితమైంది. వార్త కథనానికి స్పందిస్తూ ఎమ్మిగనూరు పట్టణంలోని ఆయా శాకల నుంచి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేసిన ఇటుక బట్టీలపై రెవిన్యూ అధికారి, మునిసిపల్ కమిషనర్‌లు ఏప్రిల్ 6వ తేదిన ఆదోని సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించారు. ఇటుక బట్టీల పరిసర ప్రాంతాలను పరిశీలించి ఆయా శాఖల నుంచి ఇటుక బట్టీల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, అప్పటి వరకు బట్టీల నిర్వాహకులు ఇటుకలను తయారు చెయ్యకూడదని ఆదేశాలు జారీ చేశారు. ఇటుక బట్టీ ల్లో కార్మికుల పిల్లలను పనిలో పెట్టుకోకుండా బడిలో చేర్చాలని హెచ్చరించారు. అధికారుల ఆదేశాలను భేఖాతర్ చేసి అనుమతులు లేకుండా ఇటుకలను తయా రు చేస్తే ఇటుక బట్టీల నిర్వాహకులపై చర్యలు తప్పవని హెచ్చరిచారు. అయితే ఇటుకల బట్టీ నిర్వహకులు అధికారుల మాటలను భేశాతర్ చేస్తూ నిబంధనలను పక్కన పెట్టి..ఇటుక బట్టీల దందా మూడు పువ్వులు..ఆరు కాయలు అన్న చందంగా విరాజిల్లుతుంది. మరి ఇంత జరుగుతున్నా నూతనంగా బదీలపై వచ్చిన రెవిన్యూ అధికారి ఇటుక బట్టీల దందాపై ఎందుకు స్పందించడం లేదనే విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. లేదంటే ఇటుక బట్టీల నిర్వహకులతో ముడుపులు తీసుకొని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారా..? అనే అనుమానులు వ్యక్తం అవుతున్నాయి.

**– నిబంధనలకు విరుద్ధంగా..!**
ఇటుక బట్టీలను ఏర్పాటు చేసేందుకు రెవిన్యూ, మైనింగ్ అధికారుల అను మతులు తప్పని సరిగా తీసుకోవాల్సి ఉంటుంది.గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసే బట్టీలకు పంచాయతీ తీర్మానం కూడా తప్పని సరిగా ఉండాలి. కాలుష్య నియంత్రణ అధికారి అనుమ తులు కూడా తీసుకోవాలి. అయితే ఇవేమీ పట్టించుకోకుండానే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు గడించవచ్చనే ఉద్దేశంతో పోటీ పడి మరి కొందరు వ్యాపారులు ఇటుక బట్టీలను ఏర్పాటు చేస్తున్నారు. ఇటుకల తయారీకి అనువైన మట్టిని ఇష్టారాజ్యంగా తవ్వేస్తూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టిని ఎగవేస్తూ లక్షల రూపాయల ఆదాయాన్ని వెనుకేసు కుంటున్నారు.

• వివరాలు 2లో

## చంద్రబాబు కృషితో విశాఖ ఉక్కు పరిరక్షణ

**: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి**

**ఆత్మకూరు,జనవరి21,ప్రభాతవార్త:**
రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేరుస్తూ గత ప్రభుత్వ పాలనలో విశాఖ ఉక్కును అమ్మే విదంగా చూపిన పాలకులకు బుద్ధి చెప్పే అభివృద్ధిని కొనసాగించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డుకే సాధ్యమవుతుందని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మంగళవారం విలేకరులకు తెలిపారు. వైసిపి ప్రభుత్వ దోపిడి విదానాలకు బలై వెంటిలేటర్ దశకు చేరుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,440కోట్లతో జీవం పోసిన ప్రధాని నరేంద్రమోదికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. స్టీల్‌ప్లాంట్ చంద్రబాబు కృషితోనే విశాఖ ఉక్కు పరిరక్షణ సాధ్యమైందని వివరించారు. కొన ఊపిరితో ఉన్న విశాఖ ఉక్కును ఉత్తరాంధ్ర ప్రజల మనోబావాలు నిర్వాసితుల మనోబావాలు, కార్మికుల కష్టాలను అర్థం చేసుకోని సమిష్టిగా కృషితో కాపాడగలిగామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి పథకంలో నడిపిస్తూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పాలన ఎన్‌డిఏ ప్రభుత్వంతోనే ముందుకు వెళ్తూందని వివరించారు.

## సమ్మర్ యాక్షన్ ప్లాన్ వేసవిలో తాగు నీటి సమస్యకు చెక్..

**: మార్చి 15 నాటికి అన్ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నింపాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, జనవరి 21, ప్రభాతవార్త :**
జిల్లాలో వేసవి కాలంలో త్రాగు నీటి సమస్య తలెత్తకూడదని, ఇప్పటి నుంచే తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో డిస్ట్రిక్ట్ వాటర్ అండ్ శానిటేషన్ మిషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 191 హ్యాబిటేషన్ లలో తాగునీటి సమస్యల పరిష్కారానికి రూ. 6.91 కోట్లతో డ్రౌట్ కంటింజన్సీ ప్లాన్ ను రూపొందిం చడం జరిగిందని, నిధులు మంజూరు కోరుతూ ఈ ప్లాన్ ను ప్రభుత్వానికి పంపుతామన్నారు. ఇవి కాక ఏవైనా చిన్న చిన్న తాగునీటి సమస్యలుంటే మండల,పంచాయతీ నిధులను వినియోగించుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లకు సూచించారు. జిల్లాలోని 33 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తిగా నింపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో నీటిని వృధా చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. మోటర్లు వాడకుండా చర్యలు తీసుకోవాలని, టెయిల్ ఎండ్ వరకు అందరికీ నీరు అందేలా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో నీరు ఎక్కడ నుంచి వస్తున్నాయి ? అదనంగా నీరు ఎక్కడ నుంచైనా నీరు ఇచ్చే అవకాశం ఉందా ? ఉన్న నీటితో ఎన్ని రోజులు నీటి సరఫరా చేయవచ్చు ? ఎన్ని రోజులు నీరు సరిపోతాయి అని పూర్తి స్థాయిలో అవగాహన చేసుకుని అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఎంపీడీవో లు, గ్రామీణ నీటి సరఫరా అధికారులు, ఈ వో పి ఆర్డీ లు గ్రామాలను సందర్శించి తాగునీటి సరఫరా పరిస్థితిని పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. హంద్రీ నీవా నీటితో 68 చెరువులకు నీరందించడం లో భాగంగా జిల్లాలోని 39 చెరువులకు గాను ఎంఐ 33 పూర్తిగా నింపారని,మిగతా 6 చెరువులను కూడా త్వరితగతిన నింపాలని కూడా కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఆదోని, పత్తికొండ, కర్నూలు డివిజన్ లలో తాగునీటి సమస్యల గురించి సబ్ కలెక్టర్,ఆర్డీఓలు, మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ జిల్లా కలెక్టర్ కు వివరిం చారు. సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, జలవనరుల శాఖ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ రాజశేఖర్, డిపిఓ భాస్కర్, డిఈఓ శామ్యూల్ పాల్, భూగర్భ శాఖ అధికారి శ్రీనివాస రావు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈలు, డిఈలు, ఏఈఈలు, ఎంపిడిఓలు, ఈఓఆర్డిలు తదితరులు పాల్గొన్నారు.

## పుల్లమ్మ మృతికి సంతాపం

**: మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**

**బనగానపల్లె, జనవరి21, ప్రభాతవార్త:**
అవుకు మండలం గుండ్ల శింగవరం గ్రామానికి చెందిన కాటసాని సంజీవరెడ్డి తల్లి కాటసాని అట్ల పుల్లమ్మ(90) మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు మంగళవారం స్వగ్రామానికి వెళ్లి పుల్లమ్మ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ మేరకు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఇష్టాకామేశ్వరి అమ్మవారి భక్తుల.. ఆందోళన..!

**: అటవీశాఖ అధికారుల తీరుపై నిరసన**
**: అమ్మవారి దర్శనం టికేట్లు శ్రీశైలంలోనే ఏర్పాటు చేయాలి**

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి21, ప్రభాతవార్త**
శ్రీశైలం మల్లన్న భక్తులు నిత్యం దర్శించుకునే ఇష్టాకామేశ్వరి అమ్మవారి భక్తులు మంగళవారం నాడు ఆందోళనకు దిగి రోడ్డుపై బైటాయించారు. దర్శనంకు వెళ్లేందుకు వాహనాలు ఏర్పాటు చేయలేదని అటవీశాఖ అధికారుల తీరుపై కొద్దిసేపు నిరసన వ్యక్తం చేసారు.అష్టదశ శక్తిపీఠం ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను సందర్శించేందుకు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర ప్రాంతాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యాలో తరలివస్తుంటారు. శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనానంతరం శ్రీశైలంకు 22 కీలోమీటర్ల దూరంలో ప్రకాశం జిల్లా నక్కంటి రేంజి అటవీప్రాంతంలో కొలువుదీరిన ఇష్టాకామేశ్వరి అమ్మవారి దర్శనం చేసుకునేందుకు కూడా భక్తులు మక్కువ చూపుతుంటారు.ఈ అమ్మవారిని దర్శించుకోవాలంటే అటవీశాఖ అధికారులు శిఖరేశ్వరం వద్ద ఏర్పాటు చేసిన టికెట్టు కౌంటర్‌లో వెయ్యి రూపాయల నగదు చెల్లించి టికెట్లు పొందిన తదుపరి అటవీశాఖ ఏర్పాటు చేసిన వాహనముల్లో మాత్రమే అమ్మవారి వద్దకు వెళ్లాల్సి ఉంది.దర్శనంకు వెళ్లాలంటే ఓకరోజు ముందుగానే టికెట్లును పొందాల్సి ఉంటుంది.మంగళవారంనాడు దర్శనంకు వెళ్లాల్సి ఉండగా భక్తులకు చేదు అనుభవం ఎదురైంది.అటవీశాఖ అధికారులు వాహనాలు ఏర్పాటు చేయకపోవడంతో భక్తులు శిఖరేశ్వరం వద్ద రోడ్డుపై బైటాయించి ఆందోళనకు దిగారు.దీనితో వాహన రాకపోకలు పెద్ద ఎత్తున నిలిచిపోయాయి.అమ్మవారి దర్శనార్థం వెళ్లాలంటే అటవీశాఖ అధికారులు తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేసారు.తమను దర్శనంకు వెళ్లేందుకు ఏర్పాటు్ల చేయకుండా నిర్లక్ష్యం చేయడం జరుగుతుందని అగ్రహం వ్యక్తం చేసారు.ఇష్టాకామేశ్వరి అమ్మవారి దర్శనం టికేట్లును శ్రీశైలం క్షేత్రంలోనే భక్తులకు అందుబాటులో ఉండే విదంగా ప్రభుత్వ పెద్దలు,ఉన్నతాధికారులు సమాలోచనలు చేయాలని చెప్పారు.అటవీశాఖ అదికారులు భక్తులను అవస్థలకు గురిచేస్తున్నారని ఆరోపించారు.భక్తుల ఆందోళన అనంతరం ప్రకాశం జిల్లా అటవీశాఖ పారెస్ట్ రైంజ్ ఆధికారి ఆరిఫ్ శిఖరేశ్వరం వద్దకు చేరుకోని భక్తులతో మాట్లాడి దర్శనంకు వెళ్లేందుకు వాహనాలు ఏర్పాటు చేయడంతో భక్తులు ఆంధోళన విరమించి దర్శనంకు వెళ్లారు.

# ఊరోదిలి.. నేనెళ్ళిపోతున్నా..!

- వలసల బాట పట్టిన గ్రామాల ప్రజలు
- వలసలను నివారించలేని ఎన్ఆర్‌జిఎస్ పథకం
- దూర ప్రాంతాలకు కదిలిన వలసల బండి
- దుర్వినియోగమవుతున్న నిధులు.. పల్లెసీమల్లో పనులెక్కడయ్యా..!
- నివారణచర్యలేవి సారూ.. జీవనోపాధిని కల్పించండి స్వామి..

**ప్యాపిలి జనవరి21(ప్రభాతవార్త):**
నంద్యాల జిల్లాలో అతి పెద్ద మండలంగా పేరోందిన ప్యాపిలి మండలంలో 53 గ్రామాలు ఉన్నాయి. గ్రామాలలో వలసల నివారణ కోసం అమలు చేస్తున్న ఉపాధి పనులు ప్రజలను వలసలు వెళ్లకుండ నివారించలేక పోతున్నాయి. ఉపాధి హమీ పథకం వల్ల తమ బతుకులు మారడం లేదని కలచట్ల గ్రామం నుండి వెళ్ళుతున్న ప్రజలు వాపోతున్నారు. మండలం లోని పలు గ్రామాలలో ఉపాధి హమీ పనులలో అవకతవకలు, నిధుల దుర్వినియోగం జోరుగా సాగుతోంది. కవితకు కాదేది కనర్హం అన్న చందాన వలసలు లేని గ్రామం మండలంలో లేదంటే అతిశయోక్తి కాదు. పని హజరు కాని వారి పేర్లను మస్టర్‌లో నమోదు చేసి నిధులను స్వాహ చేయడం వల్ల పేద ప్రజలకు పనులు లేక వలసలు వెళ్ళాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నా యని వలసల బాట పట్టిన కూలీలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఎన్ఆర్‌జిఎస్ పథకం అమలులో మద్యవరు ్తలే హవా కోనసాగిస్తూ పైసలిచ్చిన వారికే ప్రాధాన్యత కల్పిస్తున్నారనే అపవాదులు ఉన్నాయి. ఉపాధి హమీ పథకం కోసం ఖర్చు చేస్తున్న నిధులు దుర్వినియోగంగా మారుతున్నాయన్నది జగమెరిగిన నగ్నసత్యం. ప్రతిరోజు వాహనాలలో ప్రజలు వలసలు వెళ్ళుతున్న దృశ్యాలు నిత్యకృత్యంగా కనిపిస్తు న్నాయి. గుంటూరు, విజయవాడ, నరసరావు పేట, వినుకొండ ప్రాంతాలలో మిరపకాయల పోలాలలో పని చేయడానికి తట్టబుట్టతో పల్లె ప్రజలు కదిలిపోతున్నారు. జీవనోపాధి కోసం తరలివెళ్ళిపోవడం వల్ల గ్రామాలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. వలసల బాట పడుతున్న ప్రజలను నివారించే ప్రయత్నాలు కూడ అధికారులు చేయకపోవడం దారుణం. ఇప్పటికైన పాలకులు, అదికారులు స్పందించి పల్లెసీమలలో 365 రోజులు పని కల్పించే విధంగా ఉపాధి పనులు రూపోందించి అమలు చేసి వలసలను నివారించే చర్యలు తీసుకోవాలని గ్రామీణ ప్రాంతాల ప్రజలు కోరారు.

**మనిషి జీవితం క్షణక్షణ గండం నూరేళ్ల ఆయుష్ అన్న చందంగా సాగుతోంది. కూటి కోసం కోటి తిప్పలు పడుతున్న కడుపు నిండని పరిస్థితులు నెలకోన్నాయి. దినసరి ఖర్చులు చాంతాడు.. ఆదాయం పిసరంత అన్న చందంగా మారింది. గ్రామాలలో పనులు లేక బతుకుతెరువు కోసం ప్రజలు వలసల బాట పడుతున్నారు. పెద్ద చిన్న అనే తారతమ్యం లేకుండ సుదూర ప్రాంతాలకు వెళ్ళిపోతున్నారు. రోజులు గడవని దీనస్థితిలో చేసేదేమి లేక పనుల కోసం వలసలు వెళ్ళుతున్నారు. పల్లెసీమల్లో వలసలను నివారించడం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధిహమీ పథకం పనులు కల్పించలేక పోతోంది. దీనితో స్వగ్రామాలలో పనులు లేక కడపు చేతపట్టుకుని పట్నాల వైపు పరుగులు పెడుతున్నారు. ఊరోదిలి వెళ్ళుపోతున్న అక్కా అన్న సినిమా పాటలో చూపించిన తరహాలో ప్రజలు వలసలు వెళ్లడానికి క్యూలు కడుతున్నారు. జిల్లాలో అతి పెద్ద మండలమైన ప్యాపిలి మండలంలో కోనసాగుతున్న వలసల పర్వాలపై..**
**ప్రభాతవార్త కథనం.**

## సామాన్య కార్యకర్త స్థాయి నుండి.. జిల్లా అధ్యక్షుడుగా అబిరుచి మధు

**నంద్యాల, జనవరి 21, ప్రభాతవార్త ప్రతినిధిః**
సామాన్య కార్యకర్త స్థాయి నుంచి ఏకంగా జాతీయ పార్టీ అయిన బిజెపి పార్టీకి చెందిన జిల్లా అధ్యక్ష స్థాయి అభిరుచి మధు ను నియమిస్తున్న రాష్ట్ర పరిశీలకులు ప్రకటిస్తూ బిజెపి యమ్ లం ను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి మధు అంటే సామాన్యమైన వ్యక్తి కాదు ఈయన నంద్యాల బిజెపి పార్టీకి జీవం పోసిన వ్యక్తి.. అట్టడుగు స్థాయిలో ఉన్న నంద్యాల బిజెపి పార్టీ రాష్ట్రంలోనే ఐదు స్థానాలలోకి తీసుకొని వచ్చాడని చెప్పారు. ఒక సామాన్య కార్యకర్తగా పార్టీలో చేరి నేడు జిల్లా అధ్యక్షుడు అయ్యాడంటే ఇందులో ఆయన కృషి శ్రమ ఆయన క్రమశిక్షణ ఎంతో పొందని ఈ సందర్భంగా తెలిపారు. నంద్యాల జిల్లా అధ్యక్ష పదవికి చాలామంది దాదాపు పోటీపడ్డారని.. మంచి సమర్థత కలిగిన వ్యక్తి అభిరుచి మధు నే ఎన్నుకోవడం జరిగిందని పార్టీ పెద్దలు ఈయనపై ఆలోచన మళ్లీందన్నారు. గతంలో ముందుగా అసెంబ్లీ ఇన్చార్జి బాధ్యతలు అప్పగించగా ఆ పదవికి వన్నెతెచ్చాడన్నారు. అనంతరం అనుకోని విధంగా నంద్యాల జిల్లా కోఆర్డినేటర్ గా ఏడు నెలలు పాటు సమర్థవంతంగా ఆ పదవికి చుక్కానివలె వివరించి అన్ని మండలాల్లో అధ్యక్షులు బూతు స్థాయిలో కార్యకర్తలను ఎంపిక చేశారని చెప్పారు. ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ పార్టీకి విధేయుడుగా ఉంటూ 5వ స్థానం నుండి మొదటి ర్యాంకులోకి వస్తాం.. కేంద్ర పెద్దలు రాష్ట్ర పెద్దలు నాపై ఉన్న నమ్మకంతో తనకు ఇంత పెద్ద బాధ్యతలు అప్పగించినందుకు ముందుగా వారికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నామన్నారు. తాను ఒక సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చానని అక్కడ అందరి బాధలు కష్టాలు తెలుసుకున్నామన్నారు. అందులో అసెంబ్లీ ఇన్చార్జి నుండే నంద్యాల నియోజకవర్గంలో కిందిస్థాయి నుండి పునాదులు వేశామని తన కుటుంబం కంటే పార్టీపై ఎక్కువ సమయం కేటాయించి నియోజకవర్గంలో పార్టీకి గుర్తింపు తెచ్చామన్నారు. అనంతరం జిల్లా కోఆర్డినేటర్ పదవి కాలంలో ఒక నంద్యాలలోనే 30 వేల మందితో సభ్యత్వం నమోదు చేయించామని చెప్పారు బిజెపి కేంద్ర రాష్ట్ర పెద్దల సహకారం నంద్యాల జిల్లాలో రాబోయే కాలంలో నంద్యాల నుండి ఎక్కువమంది శాసనసభ్యులను అసెంబ్లీకి పంపుతామని చెప్పారు అనంతరం కార్యకర్తలు అధ్యక్షున్ని ఊరేగించారు.

## అంతా మా ఇష్టం..!

(మొదటి పేజీ తరువాయి ) :

– రోడ్డు పక్కనే ఉన్న ఇటుక బట్టీలను తోలగించాలి..నరసన్న యాదవ్ (బీసి,ఎస్సీ,ఎస్టీ మైనార్టీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు)ఎమ్మిగనూరు పట్టణ శీవారు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఇటుక బట్టీలు రోడ్డు పక్కనే ఏర్పాటు చేసుకొవడంతో ఇటుకలను కాల్చేటప్పుడు వచ్చే పోగ, దుమ్ము వల్ల వాహనాదారులు ప్రయాణించేటప్పుడు కళ్లలో పడి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. పుట్టగోడుగుల్లా ఏర్పాటు చేసుకున్న ఇటుకల బట్టీల నందు కార్మికులకు ఏలాంటి మౌళిక వసతులు కల్పించకుండా వారితో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు. కార్మికుల పిల్లలను పాఠశాలలకు పంపకుండా చిన్న పిల్లలతో కూడ పనులు చేయించుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత రెవిన్యూ అధికారులు మాత్రం ఇటువైపు ఎందుకు కన్నెత్తి చూటడం లేదు..? ఇప్పటికైనా రెవిన్యూ అధికారి స్పందించి రోడ్డు పక్కనే ఏర్పాటు చేసుకున్న ఇటుక బట్టీలను తోలగించాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతాం. – **రెవిన్యూ అధికారుల నిర్లక్ష్య సమాదానం..!**

ఎమ్మిగనూరులో ఏళ్ల తరబడి ఉన్నటువంటి ఇటుకల బట్టీలకు అనుమతులు ఉన్నాయా.? లేవా.? నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయా..?లేదా..? అన్న విషయం పై గత కొద్ది రోజుల నుంచి తహశీల్దార్‌కు వివరణ కోరేందుకు ఫోన్ చేస్తే ఎత్తడం లేదు. దీంతో మూడు రోజుల క్రితం ఆర్‌ఐను వివరణ కోరగా విఆర్వోల ద్వారా సమాచారం సేకరించి అందచేస్తానని తెలపడం జరిగింది. ఇక డిప్యూటీ తహశీల్దార్ ను వివరణ కోరగా పై అధికారి ఉన్నంత సేపు ఏలాంటి వివరణ ఇవ్వడానికి వీలు లేదు..తహశీల్దార్ సెలవు పై వెళ్లితే నేను వివరణ ఇస్తానని ఇలా రెవిన్యూ అధికారులు నిర్లక్ష్య సమాధానం చెప్పడం జరిగింది. కొన్ని సంవత్సరాలుగా ఇటుక బట్టీలు నిర్వహిస్తుంటే..రెవిన్యూ అధికారులకు మాత్రం వాటికి అనుమతులు ఉన్నాయో..లేవా..? అన్న విషయం కూడ తెలియదంటే వీరి రెవిన్యూ సేవలు ఏలా ఉన్నాయో వీరి మాటల్లోనే తెలుస్తోంది.

## స్థానికంగా ఉపాధి పనులను వినియోగించుకోవాలి

**:–మంత్రాలయం ఏపిఓ తిమ్మారెడ్డి**

**మాధవరం(మంత్రాలయం),జనవరి 21,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలోని అన్ని గ్రామాల్లో స్థానికంగా ప్రభుత్వం తరుపున కల్పించే ఉపాధి పనులను అందరూ వినియోగించుకోవాలని ఏపిఓ తిమ్మారెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని మాధవరం,రచ్చుమర్రి,సూగూరు,చిలకలదోణ తదితర గ్రామాల్లోని ప్రజలకు ఉపాధి పనులపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాడ్లాడుతూ మండలంలోనిఅన్ని గ్రామాల్లో ఉపాధి పనులు చేస్తున్నట్లు వెల్లడించారు.గ్రామాల ప్రజలు ఇతర సుదూర ప్రాంతాలకు వెళ్ళకుండా తామువున్న గ్రామాల్లోనే ప్రభుత్వం కొలతల మేరకు ఉపాధి పనులు చేస్తే రోజుకు రూ.300 వేతనం వస్తుందన్నారు.ప్రభుత్వం కల్పించే 100 రోజుల పనిదినాలను తప్పకుండా వినియోగించుకోవాలన్నారు.ప్రజలు పిల్లాపాపలతో వలసలు వెళితే పిల్లల చదువులతోపాటు వారి జీవితాలు కూడా నాశనం అవుతాయన్నారు.కావున ఎవరుకూడా వలసలు వెళ్ళకుండా స్థానికంగా ఉపాధి పనులను వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈసి(ఇంజనీరింగ్ కన్సల్టెంట్) శ్రీనివాసులు,టెక్నికల్ అసిస్టెంట్‌లు రేణుక,మరుధ్వతి,హనుమంతు ఫీల్డ్ అసిస్టెంట్‌లు రాఘమ్మ,నాగరాజు,బొజ్జప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో అన్ని సదుపాయాలు కల్పించి సిబ్బందిని ఏర్పాటు చేయాలి

**పత్తికొండ,,జనవరి 21,ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సిజేరియన్ డెలివరీకి అవసరమయ్యే సదుపాయాలు,సిబ్బంది లేరని వెంటనే ఆసుపత్రిలో సదుపాయాలు కల్పించి సిబ్బందిని నియమించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్,అడ్వకేట్ క్రాంతినాయుడు అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఇంచార్జ్ వైద్యురాలు కల్పనను కలిసి సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఎంహెచ్ఓ,వైద్యవిధాన పరిషత్ వారి నిర్లక్ష్యం వలన ఆసుపత్రిలో ఇంతవరకు సిజేరియన్ డెలివరీలు జరగడం లేదన్నారు. పత్తికొండ డివిజన్ అయ్యాక పిహెచ్‌సి స్థాయి నుండి ఏరియా ఆసుపత్రి స్థాయికి 100పడకల ఆసుపత్రిని చేయమని గత ఏడేల్లుగా అడుగుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ప్రస్తుత నాయకులు, అధికారులు,ప్రభుత్వం వీటిపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఇంచార్జ్ హర్షవర్ధన్,జిల్లా కార్యదర్శి మొహమ్మద్,సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత వైద్య శిబిరం..

**:–జుమ్మలదిన్నెలో 200 పశువులకు వైద్యం..**

**కోసిగి, జనవరి 21, ప్రభాతవార్త:** మండల పరిదిలోని జుమ్మలదిన్నె, వందగల్లు గ్రామాలలో ఉచిత పశువైద్య శిబిరం పండుగ వాతావరణంలో జరిగిందని పశువైద్యాధికారి డాక్టర్ అశోక్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని జుమ్మలదిన్నె, వందగల్లు గ్రామాలల్లో 200 పశువులకు నట్టల నివారణ మందువేయడంతో పాటు 42 పశువులకు సాధారణ చికిత్స చేయడం జరిగిందని తెలిపారు.. ముఖ్యంగా రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలనిపశువులకు శీతాకాలంలో వచ్చు వ్యాధులు వాటి నివారణ పద్ధతులు, కృత్రిమ గర్భధారణ వలన కలుగు లాభాలు, పాడి పశువుల పెంపకంగురించి వివరించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ స్వరాజ్‌కుమార్, హరిణి, భీమ్‌రావ్ అంబేద్కర్, అసిస్టెంట్ చాంద్‌బాష తదితరులు పాల్గొన్నారు..

## కర్ణాటక మద్యం స్వాధీనం

**:–నిందితుడిపై కేసు నమోదు**

**:–రిమాండ్‌కు తరలించిన పోలీసులు**

**మంత్రాలయం,జనవరి 21,ప్రభాతవార్త:**పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మంత్రాలయం ఎస్ఐ పరమేష్‌నాయక్ మంగళవారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు ఈడిగ నాగరాజు అనేవ్యక్తి అక్రమంగా కర్ణాటక మద్యం స్కూటర్‌పై తరలిస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు సిఐ రామాంజులు ఆదేశాలతో తమ సిబ్బందితో దాడిచేసి పట్టుకున్నట్లు తెలియజేశారు.వ్యక్తివద్దనుండి 120 ఒరిజినల్ ఛాయిస్ టెట్రా పాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.స్కూటర్‌ను సీజ్ చేశామన్నారు.ని ందితుడిపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.కావున పుణ్యక్షేత్రమైన మంత్రాలయం పవిత్రతకు భంగం కలిగించే ఏచర్యనుకూడా ఉపేక్షించేది లేదన్నారు.

## నేటి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైంది

**కర్నూలు విద్య, జనవరి 21, ప్రభాతవార్తః** నేటి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) 2025 డైరీ మరియు క్యాలెండర్ జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషాచే అవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల తరువాత గురువులదే ఉన్నత స్థానమని, తాను ఈస్థాయికి రావడంలో గురువుల ప్రొత్సహం మరియు వారి ఆదరణ ఎంతో కీలకమైనవి అన్నారు. ఈకార్యక్రమంలో ఆప్టా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకి ప్రకాష్‌రావు, రాష్ట్ర నాయకులు పి రాజసాగర్, కర్నూలు జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సేవా లాల్ నాయక్, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, సీనియర్ నాయకుడు మహాబూబ్ బాష పాల్గొన్నారు.

## రక్తం అందక ఒక్క ప్రాణం కూడా పోకూడదు..!

**:– ప్రతిఒక్కరు రక్తదానం చేయాలి..**

**:– టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్,జ్యోతి**

**ఆలూరు,జనవరి 21,ప్రభాతవార్త:** రక్తం అందక ఒక్క ప్రాణం కూడా పోకూడదని ప్రతిఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్,టిడిపి మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతిలు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ఈ నెల 23వ తేదీన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్,వైకుంఠం జ్యోతిల ఆద్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రక్తదాతలు,ప్రాణదాతలు, 23న ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 3.30గంటల వరకు పట్టణంలోని గెస్ట్‌హౌస్ నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## చికిత్స పొందుతూ కోలుకోలేక యువకుడు మృతి

**బనగానపల్లె, జనవరి21, ప్రభాతవార్త:** కడుపునొప్పి తాళలేక పురుగు మందు తాగి యువకుడు మృతి చెందిన సంఘటన బనగానపల్లె మండలంలో వెలుగుచూసింది. నందివర్గం ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య తెలిపిన వివరాల మేరకు నాగేంద్ర ప్రసాద్ గత కొంత కాలంగా కడుపు నొప్పితోపాటు ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతుండేవాడని డాక్టర్ల వద్ద చూపించిన నయం కాకపోవడంతో మనస్థాపం చెంది ఈనెల 13వ తేదిన పలుకూరు శివారు ప్రాంతంలో విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద పురుగుల మందు తాగాడన్నారు. ఈ మేరకు నాగే ంద్ర ప్రసాద్‌ను చికిత్స నిమిత్తం కర్నూలు వైద్యశాలకు తరలించారన్నారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు నందివర్గం ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య తెలిపారు. కాగా మృతి చెందిన నాగేంద్ర ప్రసాద్ భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కాగా భార్య చాకలి మద్దమ్మ ఫిర్యాదు మేరకు నందివర్గం ఎస్ఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## తెలుగుగంగ ప్రధాన కాల్వ పరిశీలన

**చాగలమర్రి, జనవరి 21, ప్రభాతవార్తః** తెలుగగంగ కాల్వ నీటి పారుదలను ఎస్ఈ ప్రసాద్‌రెడ్డి, ఈఈ శివశంకర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 31 వరకు విడతల వారిగా నీరు కాల్వకు వదలడం జరుగుతుందని రైతులు కూడ సహకరించాలన్నారు. వరి పంట కాకుండా అరుతడి పంటలు వేసుకున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మూడు నాలుగు విడతలుగా మర్చి 31 వరుకు నీరు వదలడం జరుగుతుందన్నారు. ఈకార్య క్రమంలో డిఈఈలు గురుమూర్తి, అనిల్‌కుమార్‌రెడ్డి, రత్నంరాజు, వెంకటరమణ, ఏఈలు మోహన్ కృష్ణారెడ్డి, వినయ్‌కుమార్ నాయక్, టిడిపి నాయకులు వైవి రమణారెడ్డి, కృష్ణాపురం శివారెడ్డి రైతులు ఉన్నారు.

## వసంత పంచమికి భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలి

**కొత్తపల్లె, జనవరి 21, ప్రభాతవార్తః** ఫిబ్రవరి 2న జరిగే వసంత పంచమికి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే జయసూర్య అధికారులకు అదేశించారు. మంగళవారం మండలంలోని కొలనుభారతి దేవి ఆలయ ప్రాంగణంలో దేవాదాయశాఖ జిల్లా ఇంచార్జీ అసిస్టెంట్ కమిషన్ మోహన్, ఆలయ ఈఓ రామలింగారెడ్డిల అధ్ వ్యర్యంలో అన్నిశాఖల అధికారులతో ప్రత్యేకసమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాదాయశాఖ అధ్వర్యంలో ఫిబ్రవరి 2న వసంత పంచమి వేడుకలు జరగనున్నాయన్నారు. ఈవేడుకలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు పార్కింగ్‌సమస్యలు లేకుండా చేసుకోవాలన్నారు. అదేవిధంగా కొలనును పూడికతీసి భక్తులు స్నానాలు చేసేందుకు అనువుగా ఉంచాలన్నారు. ఆలయం చుట్టు ఉన్న పరిసరాలు, పరిశుభ్రంగా ఉంచడం, మహిళలకు మరుగుదొడ్లు, భక్తులకు క్యూలైన్ల ఏర్పాటు చేయాలన్నారు. శివపురం గూడెం నుంచి ఆలయం వరకు వాహనదారులకు ఇబ్బందులు లేకుండా రోడ్డుకిరువైపుల చెట్లను పిచ్చి మొక్కలు తొలగించి రోడ్డుపై గుంతలు లేకుండా చూసుకోవాలన్నారు. ఆలయ సమీపంలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అటవీశాఖ అధికారులు అందుకు సహకరించాలని, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల ప్రయాణార్థం ఆర్టీసి అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని, ప్రతిశాఖ అధికారి వసంత పంచమి వేడుకలకు హాజరవ్వాలన్నారు. ప్రత్యేక సమావేశానికి హాజరుకాని అధికారులకు నోటీసులు జారీచేయాలని సూచించారు. అనంతరం చారుఘోషిని నదికొలను పార్కింగ్ స్థలం ఇతర పరిసరాలు పరిశీలించారు. సమావేశంలో ఆర్డీఓ నాగజ్యోతి, తహశీల్దార్ ఉమారాణి, ఎస్ఐ కేశవ, ఎంపిడిఓ మేరి, వైద్యుడు విజేంద్ర, వెలుగు ఏపీఎం పుల్లయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగేశ్వరమ్మ, సర ్పంచ్ చంద్రశేఖర్‌యాదవ్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ వెంకటనాయుడు, అగ్నిమాపకశాఖ అధికారి భీముడు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో సాగునీరు అందేలా చర్యలు

**– ఎల్ఎల్‌సీ డిస్ట్రిబ్యూటర్ చైర్మన్**

**హోలహర్వి, జనవరి21, ప్రభాతవార్త;** ఎల్ఎల్‌సీ కాలువ కింద ఆయకట్టు రైతులకు సకాలంలో సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని ఎల్ఎల్‌సీ కాలువ డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ మిక్కిలి ప్రసాద్ అన్నారు. మంగళవారం బాపురం నుంచి హోళగుంద వరకు ఎల్ఎల్‌సీ కాలువపై ఆయన పర్యటించారు. కాలువకు సంబంధించిన పిల్ల కాలువలు, డిస్ట్రిబ్యూటర్లను పరిశీలించారు. డిస్ట్రిబ్యూటర్ కంట్రోల్ పాయింట్ కాలువలు శిథిలావస్థకు చేరుకోవడంతో పంట పొలాలకు నీరు సకాలంలో అందడం లేదని రైతులు అధికారుల ముందు వాపోయారు. ఈ సందర్భంగా చైర్మన్ మిక్కిలి ప్రసాద్ మాట్లాడుతూ పిల్ల కాలువ డిస్ట్రిబ్యూటర్ మరమ్మతుల కోసం నిధులు మంజూరుకు అధికారులకు ప్రతిపాదనలు పంపిస్తామని ఆయన తెలిపారు. డిస్ట్రిబ్యూటర్‌లకు మరమ్మతులు చేసి రైతులకు సకాలంలో సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఏప్రిల్ 10వ తేదీ వరకు ఎల్ఎల్‌సీ కాలువకు నీరు అందిస్తామన్నారు. ఈయన వెంట టీడీపీ యువనేత గిరి మల్లేష్‌గౌడ్, ఎల్ఎల్‌సీ ఎస్‌డీఓ ఆసన్‌బాషా, జేఈ హుసేని, ఏఈ ఈశ్వర్, వైస్ చైర్మన్ మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో తూతూ మంత్రంగా సాగుతున్న పశువైద్యశిభిరాలు

**గోనెగండ్ల జనవరి 21 ప్రభాతవార్త :** పశువుల యజమానులకు ముందుస్తు సమాచారం అందించక పోవడంతో గోనెగండ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పశువైద్య శిభిరాలు తూతూ మంత్రంగా సాగుతున్నాయని రైతులు వివర్శిస్తున్నారు.ప్రభుత్వం గ్రామాలలో ఈనెల 20వతేది నుంచి 31వ తేది వరకు పశువైద్యశిభిరాలు ఏర్పాటు చేయాల్సి ఉంది.ఈ శిభిరాలలో పశువులకు పిడుదల నివారణ,గర్భకోశవ్యాధి చికిత్స,లంపీస్కన్‌తో పాటు అన్ని రకాల రోగాలకు చికిత్స అందించాల్సి ఉంది. అయితే పశువైద్యాధికారులు రైతులకు ముందుస్తు అవగాహన కల్పించకుండా కేవలం తూతూ మంత్రంగా ముగిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి.మంగళవారం అలువాల గ్రామంలో పశువైద్య శిభిరాలను ఏర్పాటు చేశారు.అయితే రైతులందరికి తెలియక పోవడంతో కొంత మంది రైతులు మాత్రమే శిభిరానికి హాజరైనట్లు తెలుస్తుంది.ఇప్పటికైన అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పలుకూరులో శరవేగంగా సీసీ రోడ్ల నిర్మాణ పనులు

**బనగానపల్లెరూరల్, జనవరి21, ప్రభాతవార్త:** రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సహకారంతో, మాజీ ఎంపిపి అంబాల రామకృష్ణారెడ్డి విజ్ఞప్తి మేరకు మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ అయిన పలుకూరు గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా జరుగు తున్నాయి. ఈ మేరకు పలుకూరు బస్టాండ్ నుండి ఆంజనేయస్వామి దేవాలయం, చెన్నకేశవస్వామి దేవాలయం మీదుగా తెలుగుపేట చివరి వరకు ఈ రోడ్డు నిర్మాణ పనులు నిర్వహిస్తున్నట్లు పంచాయతీ ఈవో రామాంజనేయులు తెలియజేశారు. జాతీయ ఉపాధిహామీ పథకం కింద రూ.19లక్షలు, జిల్లా మినరల్ ఫండ్ కింద రూ.71లక్షలతో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని ఆయన తెలియజేశారు. సదరు కాలనీ ఇరుకుగా ఉండడంచేత కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురికావడమే కాకుండా మురుగునీరంతా నిధులు మంజూరు చేసినట్లు ఈవో తెలిపారు. అదే విధంగా ప్రస్తుతం బస్టాండ్ నుంచి కాలువ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని కాలువ పనులు పూర్తయిన వెంటనే సీసీ రోడ్ల నిర్మాణ పనులు మొదలుపెడతామని తెలియజేశారు. ఏది ఏమైనా ఉగాది పండుగలోగా సీసీ రోడ్ల పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఈ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని కావునా కాలనీవాసులు కూడా తమ వంతు సహకారం అందించి రోడ్డు నిర్మాణం పూర్తయ్యేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు వల్లెపు శివశంకర్, ఎంపిటిసి సభ్యుడు చాకలి ఉసేని, గ్రామ పంచాయతీ ఈవో రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

## విద్యుత్‌షాక్‌తో వృద్ధుడు మృతి

**వగరూరు(మంత్రాలయం),జనవరి 21,ప్రభాతవార్త:** నియోజక వర్గకేంద్రమైన మంత్రాలయం పోలిస్ స్టేషన్ పరిధిలోని వగరూరు గ్రామంలో విద్యుత్‌షాక్‌తో ఓవృద్ధుడు మృతి చెందినట్లు మంత్రాలయం ఎస్ఐ పరమేష్‌నాయక్ మంగళవారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు గ్రామానికి చెందిన కురువ నాగన్న(76) నూతనంగా నిర్మిస్తున్న తమ ఇంటికి మోటర్‌తో క్యూరింగ్ చేశాడు.అనంతరం మోటర్‌ను ఆఫ్ చేయడానికి విద్యుత్ బోర్డుకు ఉన్న ప్లగ్‌ను తీసేక్రమంలో వృద్ ్ధుడికి విద్యుత్‌షాక్ తగిలింది.ఒక్కసారిగా వృద్ధుడు కిందకు కుప్పకూలిపోయాడు.కుటుంబ సభ్యులు గమనించివృద్ధుడిని వైద్యం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అయితే వృద్ధుడు అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## రామచంద్రాపురంలో పంటకోత ప్రయోగం

**పత్తికొండ,,జనవరి 21,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో మండల వ్యవసాయాధికారి వెంకటరాముడు ఆదేశాల మేరకు డివైఎస్ఓ(డివిజన్ ఈల్డ్ స్టాటిస్టికల్ ఆఫీసర్) రవిప్రకాష్ మోసెస్ పర్యవేక్షణలో శనగ పంటకోత ప్రయోగం నిర్వహించారు. శనగ పంటలో 5బై5మీటర్లలో పంటకోత ప్రయోగం నిర్వహించగా దిగుబడి 1కేజీ960గ్రాములు రావడం జరిగిందని శనగ పంట పూత దశలో మోస్తారుగా కురిసిన వర్షపాతం వల్ల శనగ పంట పూత రాలిపోయి పంటకు తెగుళ్లు సోకడం వల్ల దిగుబడి సాదారణం కంటే తక్కువగా వచ్చిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు సంఘం అధ్యక్షులు కాకర్ల లక్ష్మీనారాయణ,వ్యవసాయ విస్తరణ అధికారి రియాజ్‌భాష,ఏఎస్ఓ అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ సంజీవ్,ఎంపిఈఓ రాధాభాయ్,విలేజ్ సెరికల్చర్ అసిస్టెంట్ సావిత్రి,రైతు రామకృష్ణ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి

**బనగానపల్లె, జనవరి21, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని చెరువుపల్లె, పలుకూరు గ్రామ రైతు సేవా కేంద్రాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇందులో వ్యవసాయశాఖ, అనుబంధశాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ వరి పంట మరియు మొక్కజొన్న పంటలకు వచ్చే చీడపీడల గురించి అవగాహన కల్పించారు. రైతులకు రసాయనిక ఎరువుల వినియోగం మరియు సిఫార్సు చేసిన పురుగు మందుల వాడకం గురించి తెలిపారు. ముఖ్యంగా రైతు సోదరులకు రబీ పంట నమోదు చేసుకోవాల్సింగా ఆయన కోరారు. కంది రైతులు రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవడం ద్వారా కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.7550లకు రైతులు అమ్ముకోవాలని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అధిక రసాయనిక ఎరువులు వాడడం వల్ల భూసారం దెబ్బతింటుందని రైతులు సేంద్రియ మరియు జీవన ఎరువులు వాడుతూ భూసారాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. పద్ధతులు పాటించి పెట్టుబడి తగ్గించి వాతావరణ కాలుష్యాన్ని నివారించాలని సూచించారు. మినుములో పల్లాకు తెగులు నివారణకు విత్తన శుద్ధి పాటించడంతోపాటు పొలం చుట్టు నాలుగు సాల్లు జొన్న విత్తుకోవడం తెల్లదోమ నివారణకు పసుపు రంగు అట్టలను ఏర్పాటు చేసుకోవడం మరియు వేపనూనె పిచికారి, యాజమాన్య పద్ధతులు పాటించడం మరియు సిఫార్సు చేసిన అసిటానిడ్రైట్ అనే మందును లీటర్ నీటికి 1గ్రాము చొప్పున పిచికారి చేసినట్లయితే పల్లాకు తెగులును నివారించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, వ్యవసాయ సిబ్బంది, రైతు సేవా కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

**ఆళ్లగడ్డ, జనవరి 21, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ మండల పరిధిలోని వివిధ గ్రామాల సచివాలయాల వద్ద ఈనెల 21 నుండి 24వ తేది వరకు నిర్వహించే ప్రత్యేక అధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఆళ్లగడ్డ ఎంపీడిఓ మహాబూబ్ ఖాన్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జివిడబ్ల్యు/ఎస్అండ్‌విఎస్ డబ్ల్యుఎస్ విజయవాడ వారి అదేశాల మేరకు ఈ అధార్ ప్రత్యే క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. 0 నుంచి 6 సంవత్సరాల వయసు గల పిల్లలకు కొత్త అదార్‌కార్డు కొరకు నమోదు చేసుకోవాలని తెలిపారు. 21న మిట్టపల్లె సచివాలయం వద్ద, 22న ఓబులంపల్లె సచివాలయం వద్ద, 23న బాచిపల్లె, 24న ఆర్ కృష్ణాపురం సచివాలయాల వద్ద ప్రత్యే క అధార్ క్యాంపును నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## రాష్ట్రస్థాయి అర్చరీ పోటీలకు ఏడిపై విద్యార్థి

**కర్నూలు హాస్పిటల్, జనవరి 21, ప్రభాతవార్తః** 23 నుంచి 25 వరకు విజయవాడలో జరగబోయే రాష్ట్రస్థాయి జూనియర్ విలువిద్య ఛాంపియన్ షిప్‌లో ఏడిపై పాఠశాల విద్యార్థి వర్షిత్ ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జోసెఫ్ డేవిడ్ తెలిపారు. ఈసందర్భంగా మంగళవారం ఆయన క్రీడాకారులను అభినందించి మాట్లాడుతూ కర్నూలు జిల్లా విలువిద్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో మా పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి వర్షిత్ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించడం శుభపరిణామం అన్నారు. కార్య క్రమంలో కోచ్ వంశీకృష్ణ, కో–ఆర్డినేటర్స్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అభ్యుదయ కవితలు, కథలకు ఆహ్వానం...

**కర్నూలు హాస్పిటల్, జనవరి 21, ప్రభాతవార్తః** కర్నూలు జిల్లాశాఖ ఆధ్వర్యంలో అరసం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, వల్లూరు శివప్రసాద్‌ల పర్యవేక్షణలో కవితలు, మరియు కథలతో కూడిన రెండు పుస్తకాలు ప్రచురిస్తున్నట్లు అరసం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కలం ప్రహ్లాద్, కొత్తపల్లి సత్యనారాయణలు తెలిపారు. కర్నూలు జిల్లా వాసులైన కవులు, రచయితలు అభ్యుదయ సామాజిక నేపథ్యంతో కూడిన కవితలను, కథలను రాసి పంపాల్సిందిగా కోరారు. కథల విషయంలో మాత్రం ఇంతవరకు పుస్తక ప్రచురణకు నోచుకొని నూతన కథలకు మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈఅవకాశాన్ని కర్నూలు జిల్

# గ్రామాలను అభివృద్ధి చేయడంలో ప్రజాప్రతినిధులు ముందుండాలి

– ఎంపీడీఓ వరలక్ష్మి

**హాలహర్వి, జనవరి21, ప్రభాతవార్త:** ప్రజాప్రతినిధులు గ్రామ లను అభివృద్ధి చేయడం లో ముందుండాలని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. మంగళ వారం స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీపీ నెట్టికటమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని గ్రామాల అభివృద్ధి కోసం ఉపాధిహామీ పథకం నిధులు రూ.2 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులతో మండలంలోని ఆయా గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీ కాలువలు తదితర అభివృద్ధి పనులు చేయడం

జరిగిందన్నారు. అలాగే మండలానికి 15వ ఆర్థిక సంఘం నిధులతో తాగునీటి సమస్య, పారిశుద్ధ్యం, కుళాయిల మరమ్మతులు, పైపులైన్ మరమ్మతులు చేయడం జరుగుతుందన్నారు. రానున్న వేసవి కాలంలో మండలంలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామల అభివృద్ధి కోసం మంజూరైన నిధులు వృథా కాకుండా అభివృద్ధి పనులకు వినియోగించాలని ఆమె సర్పంచులు, అధికారులను ఆదేశించారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని ఎంఈఓను ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వ్యవసాయ కూలీలు వలసలు వెళ్లకుండా ప్రతిఒక్కరికీ పనులు కల్పించి వలసలు నివారించాలని ఉపాధిహామీ సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పక్కిరమ్మ, పీఆర్ ఏఈ సోమప్ప, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెలుగు ఏపీఎం శివయ్య, ఏపీఓ చక్రపాణి, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## రేపు జరిగే సదస్సును జయప్రదం చేయాలి

**ఆదోని, జనవరి21, ప్రభాతవార్త:** వలసలు నివారించాలని కోరుతూ ఈ నెల 23న (రేపు) పట్టణంలోని భావసార కళ్యాణ మండపంలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని సిఐటి మండల అధ్యక్షులు రామాంజనేయులు పిలుపునిచ్చారు. మంగళవారం అందుకు సంబంధించిన కరపత్రాలను పాండవగల్ గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వలస నివారణ చర్యలు చేపట్టాలని, ఉపాధి హామీ పథకంలో 200రోజులు పనిదినాలు, కనీస వేతనం రూ.400లు ఇవ్వాలని, అందరికి పనులు కల్పించాలని కోరుతూ 23న సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సుకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు, ఉపాధి హామీ పిడి హాజరవుతున్నారని కావున వ్యవసాయ కూలీలు పెద్దసంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటి మండల నాయకులు పాండురంగ, వ్యకాస మండల నాయకులు గోవిందు, హుస్సేని, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## హలో మాదిగ .. చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

ఎంఆర్‌పిఎస్ నాయకుడు కెవి.రమణ మాదిగ
నందికొట్కూరులో భారీ ర్యాలీ

**నందికొట్కూరుటౌన్, జనవరి 21, ప్రభాతవార్త :** రెండు తెలుగు రాష్ట్రాలు ఎస్‌సి వర్గీకరణను అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్‌లో తలపెట్టిన హలో మాదిగ.చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరుతూ మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన నందికొట్కూరులో ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకుడు కెవి.రమణ మాదిగ అధ్వర్యంలో మాదిగలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ అధ్వర్యంలో 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం అనంతరం ఎస్‌సి వర్గీకరణ అమలుకు అవకాశం వచ్చిందని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు రెండు తెలుగు రాష్ట్రాలు ఈ వర్గీకరణను త్వరితగతిన అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 7వ తేదీన హలో మాదిగ.. కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు ఇరు రాష్ట్రాల్లోని మాదిగలు ప్రతి ఇంటి నుంచి ఒక్కరు చొప్పున వచ్చి లక్ష డప్పులతో దరువు మోగించాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ ఎంఆర్‌పిఎస్ అధ్వర్యంలో ప్రతి పల్లెలో అవగాహనా ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. మాదిగలకు వచ్చిన మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు కౌన్సిలర్ చిన్నరాజు, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు ప్రేమ్‌రాజ్ మాదిగ, విజ్జి మాదిగ, కళాకర్, నిమ్మకాయల రాజు, వెంకటేశ్వర్లు, మహేష్, వెంకటరమణ, తిక్కస్మాఇ, సంజీవుడు, మద్దిగట్ల రాజు, జయన్న, నాగశేషులు, చంద్రపాల్, నాగేంద్ర, రాజేష్ దిలీప్, మేఘరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నూతన జిల్లా అధ్యక్షులుగా అక్కమ్మతోట రామకృష్ణ

– హర్షం వ్యక్తం చేసిన బీజేపీ నాయకులు

**కౌతాళం, జనవరి21, ప్రభాతవార్త;** బీజేపీ నూతన జిల్లా అధ్యక్షులుగా అక్కమ్మతోట రామకృష్ణను పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. ఆయన ఎంపిక పట్ల బీజేపీ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం మండలకేంద్రమైన కౌతాళంలోని అక్కమ్మతోటలో మంగళవారం బీజేపీ మండలాధ్యక్షులు యంకన్న విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన కౌతాళ మండలం నుంచి అక్కమ్మతోట రామకృష్ణ ఒక సాధారణ కార్యకర్తగా బీజేపీలో తన ప్రస్థానం మొదలు పెట్టడం జరిగిందన్నారు. అక్కడి నుంచి మండల కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టి మరియు నియోజకవర్గ కన్వీనర్‌గా బీజేపీలోని అనేక బాధ్యతలు చేపట్టారన్నారు. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు మరియు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా బీజేపీలో అనేక బాధ్యతలను అక్కమ్మతోట రామకృష్ణ చేపట్టారన్నారు. ఆయన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. ఆయన సారథ్యంలో గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు లింగన్న, విజయ్, రాజు, జంగ్లీబాషా, ఈరన్న, లింగన్న, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల సంరక్షణపై శిక్షణ

**కోడుమూరు, జనవరి 21, ప్రభాతవార్త :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం కిశోర్ వికాసం ఫేజ్ 2పై అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కోడుమూరు సిడిపివో వరలక్ష్మీ మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్లల్లో ప్రాథమిక విద్య అభ్యషించే బాల, బాలికల సంరక్షణ, నైపుణ్యాలు పెంపొందించడంలో అంగన్‌వాడీల తీసుకోవాల్సిన నియమాల గురించి వివరించారు. కౌమార బాలికల సమస్యలు ఆరోగ్యవంతమైన అలవాట్లు, పోషణ అవసరాలు, ట్రాఫికింగ్, బ్యాడ్‌టచ్, గుడ్‌టచ్ గురించి సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పొదుపు మహిళలు, వెలుగు ఎపిఎం సుబ్బరాయుడు, ఎసిడిపివో నరసమ్మ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పద్మావతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకుల చరిత్ర తెలుసుకోని మాట్లాడండి

–వాల్మీకి నేతలు

**కర్నూలు హాస్పిటల్, జనవరి 21, ప్రభాతవార్త:** కొంతమంది వాల్మీకి వ్యతిరేక శక్తులు వాల్మీకుల గురించి తప్పుడు సమాచారం మీడియా ద్వారా చేస్తున్నారని ఇది మంచిది కాదని వాల్మీకి సంఘ సీనియర్ నేత కుభేరస్వామి, మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న, మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నాగేశ్వరీనాయుడులు సూచించారు. మంగళవారం కర్నూలు బిసి భవన్‌లో మీడియా సమావేశంలో సీనియర్ వాల్మీకి నాయకులు కుభేరస్వామి, పుల్లికొండన్న, నాగేశ్వరీనాయుడులు మాట్లాడుతూ వాల్మీకులు 1956కు ముందు ఎస్టీలుగా ఉమ్మడి రాష్ట్రంలో ఉండేవారని కొంతమంది రాజకీయ కుట్రతో ఎస్టీలుగా తొలగించి ప్రాంతీయ వ్యత్యాసంతో మైదాన ప్రాంతంలో బోయలు బిసిలని ఎజేన్సీల్లో ఎస్టీలని విభజించి కులానికి ద్రోహం చేశారని అనాటి నుండి వాల్మీకి పెద్దలు ఎస్టీలుగా పునరుద్ధరించమని పోరాటం చేస్తున్నా పాలకులు ఎన్నికల ముందు ఒకమాట, తర్వాత ఒకమాట మాట్లాడుతూ మోసం చేస్తున్నారని కానీ కొన్ని కులాల వారు అక్రమంగా ఎస్టీ హోదా పొంది మామీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఇది పద్ధతి కాదని మార్చుకోవాలని ఏ కులాన్ని తీసేసి మాకులాన్ని ఎస్టీలుగా పునరుద్ధరించమని అడగడం లేదని అలాంటప్పుడు మాకులం పేరు ఎత్తే అర్హత మీకెక్కడిదని మా హక్కులను అనుభవిస్తు వాల్మీకులు ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మేం బహిరంగ చర్చకు సిద్ధమని నేతలు ఉద్ఘాటించారు. వాల్మీకుల న్యాయమైన కోర్కెలను సమర్థిస్తు మాట్లాడితే అలాంటి నాయకులను టార్గెట్‌చేసి మాట్లాడితే సహించేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. ఈసమావేశంలో విబిఎస్ఎస్ పెద్దయ్య, ఎంఆర్‌పిఎస్ యువనేతలు సుధాకర్ నాయుడు, నరసింహులు, వాల్మీకి నాయకులు సాయి, వంశీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వలసలు-ఉపాధిపై 23న ఆదోనిలో సదస్సు..

**దేవనకొండ, జనవరి 21, ప్రభాతవార్త:** వలసలు నివారించి ఉపాధి కల్పించాలని కోరుతూ ఈ నెల 23న ఆదోని పట్టణంలోని భావసార కళ్యాణ మండపంలో జరిగే సదస్సును నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరశేఖర్, మండల ఉపాధ్యక్షులు యూసుఫ్‌భాష, సిఐటియు నాయకులు అశోక్‌లు పేర్కొన్నారు. మంగళవారం దేవనకొండ మండల కేంద్రంలో వలసలు-నివారణ ఉపాధికి సంబంధించిన సదస్సు కరపత్రాలు వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజాసంఘాల కార్యకర్తలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వలస నివారణ చర్యలు చేపట్టాలని, ఉపాధి హామీ పథకంలో 200రోజులు పనిదినాలు, కనీస వేతనం రూ.400లు ఇవ్వాలని, అందరికి ఉపాధి పనులు కల్పించాలని కోరుతూ 23న సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ సదస్సుకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడిలు హాజరవుతున్నారని కావున వ్యవసాయ కూలీలు పెద్దసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాగేష్, నాగన్న, బండ్లయ్య, నరసయ్య, రామాంజనేయులుతదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు నూతన వెల్‌నెస్ క్లినిక్ ఓపి

**కర్నూలు హాస్పిటల్, జనవరి 21, ప్రభాతవార్తః** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు నూతన వెల్‌నెస్ క్లినిక్‌ను కెఎంసి ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మచేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆధునిక జీవనశైలీలో మధుమేహం, రక్తపోటు మరియు గుండె స్థూలకాయం, కిడ్నీ వ్యాధుల వంటి పరిస్థితుల దృష్ట్యా తమ ఆరోగ్యాన్ని చురుగ్గా నిర్వహించడానికి ఈఓపి సేవలను ప్రతిఒక్కరు వినియోగించుకోవాలని ప్రజలకు తెలిపారు. కార్యక్రమానికి వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మ, డిప్యూటి సూపరింటెండెంట్ డా. శ్రీరాములు, సిఎస్ఆర్ఎంఓ డా.వెంకటేశ్వర్‌రావు, అడ్మినిస్ట్రేటర్ పి సింధు సుబ్రమణ్యం, ఎస్‌పిఎం విభాగాధిపతి డా.సుధాకుమారి, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ డా.శివబాల నగాంజన్, డా.కిరణ్‌కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రిబాయి, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ విద్యార్థుల సదస్సును విజయవంతం చేయండి..!

**ఎమ్మిగనూరు క్రైం, జనవరి 21 ప్రభాతవార్త:** రాయలసీమ కరువు, వలసలు, విద్యా, ఉపాధి రంగ సమస్యలు, కర్తవ్యాలు అనే అంశంపై జరిగే రాయలసీమ విద్యార్థుల సదస్సును విజయవంతం చేయాలని పోస్టర్లను పిడిఎస్ఓ తాలుకా అధ్యక్ష కార్యదర్శులు వీర ప్రతాప్, ఇమ్రాన్‌ల అధ్వర్యంలో ఎమ్మిగనూరు జూనియర్ కళాశాల నందు ఆవిష్కరించారు. ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు కావస్తున్నా, రాయలసీమ నుండి ఎందరు ముఖ్యమంత్రులైనా, మంత్రులైనా, ఎన్ని పార్టీలు మారినా రాయలసీమ ప్రజల తలరాత మాత్రం మారటం లేదన్నారు. నిత్యం కరువు కాటకాలతో, నాటి కొరతతో, వ్యవసామ, పారిశ్రామిక సంక్షోభంతో అల్లాడిపోతున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు వలసలు వెళ్లడం జరుగుతుందన్నారు. ఇందులో విద్యార్థులను కూడ తీసుకెళ్లడంతో వారి చదువులు మధ్యలోనే ఆగిపోతున్నాయి. కావున రాయలసీమ కరువు, వలసలు, విద్యా, ఉపాధి రంగ సమస్యలు, కర్తవ్యాలు అనే అంశంపై జనవరి 23న ఆదోనిలో జరిగే రాయలసీమ విద్యార్థుల సదస్సులో విద్యార్థులు, మేధావులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు మహ్మద్ కైఫ్, నరసింహ, రాజు, హరి, రాకేష్, శ్రీనివాస్ పిడిఎస్ఓ బృందం పాల్గొన్నారు.

## జాతరను పురస్కరించుకుని ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**హొళగుంద, జనవరి 21, ప్రభాతవార్త:** రానున్న జాతరను పురస్కరించుకుని ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్లు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త తనయుడు సిద్దన్నగౌడ్, సర్పంచ్ తనయుడు పం పాపతిలు తెలిపారు. మంగళవారం హొళగుందలోని శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయం ఆవరణ, తేరుబజార్‌లో జెసిబితో కంపచెట్లు, రాళ్లు శుభ్రం చేసి, గుంతలు పూడ్చడం తదితర పనులు చేపట్టారు. గ్రామంలో కూడా ప్రతిఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. గ్రామంలో తాగునీరు, డ్రైనేజీ క్లీనింగ్, వీధిలైట్లు తదితర ఏమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అలాగే ప్రత్యేకంగా తేరుబజార్‌లో ఎవరు కూడా చెత్తను పడేయరాదని సూచించారు. చెత్తపారేయడం వల్ల పందులు ఆ చెత్తను చెల్లాచెదురు చేయడంతో దుర్వాసన వెదజల్లుతుందన్నారు. దీంతో ప్రజలు, కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని కావున చెత్తను పంచాయతీ ట్రాక్టర్ లేదా ఆటోలో వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన బిజెపి అధ్యక్షులు రామకృష్ణను కలిసిన బొల్లెద్దుల కిరణ్‌కుమార్

**దేవనకొండ, జనవరి 21, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ నూతన జిల్లా అధ్యక్షులు అక్కమతోట రామకృష్ణను దేవనకొండ మండల అధ్యక్షులు బొల్లెద్దుల కిరణ్‌కుమార్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండలంలో కూటిమికి సంబంధించిన పలు విషయాల గురించి, మండలంలో బిజెపికి సంబంధించిన విషయాల గురించి ఆయనతో చర్చించారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని జిల్లా అధ్యక్షులు రామకృష్ణ తెలిపారు.

## తంగడంచలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**జూపాడుబంగ్లా, జనవరి 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తంగడంచ గ్రామంలో వ్యవసాయశాఖ అధికారులు మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా మండల వ్యవసాయశాఖ అధికారి క్రిష్ణారెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతు ప్రతి రైతు రబీలో వేసిఇన పంటలను పంట నమోదు చేసుకోవాలని మరియు ఖరీఫ్‌లో వేసిన కంది పంట కోతలు జరుగుతుండడంతో కంది పంటకు భహిరంగ మార్కెట్‌లో ప్రభుత్వ మద్దతు ధరకు కన్న తక్కువ ఉండడం వలన రైతులు రైతు సేవా కేంద్రం నందు రిజిస్ట్రేషన్ చేసుకొని మద్దతు ధరను పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఏ వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

## సుంకులమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

**తుగ్గలి, జనవరి 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాంపల్లి గ్రామ సమీపాన వెలసిన నేరేడుజల్లా సుంకులమ్మ తల్లి, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాలను ఆ గ్రామ స్థానిక టిడిపి నాయకుడు, మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడుతో పాటు మరింతమంది టిడిపి నాయకులతో కలిసి మంగళవారం పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా సుంకులమ్మ తల్లి, శ్రీ ఆంజనేయ స్వామిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొందిమడుగుల ప్రతాప్ యాదవ్, రాతన మైరాముడుతో పాటు మరింతమంది టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ బయలు వీరభద్రస్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి21, ప్రభాతవార్త:** శ్రీగిరిక్షేత్రంలో లోక కలా్యణం కోసం దేవస్థానం మంగళవారంనాడు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు అమావాస్య రోజులలో బయలు వీర భద్రస్వామి వారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఆగమసంప్రదా యాయంలో క్షేత్రపాలక పూజకు చాల విశేషస్థానం ఉంది. క్షేత్రపాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోశాలు, దుష్టగ్రహపీడలు తోలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభపలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, గందోధకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరిగింది.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలి

**ఆదోని, జనవరి 21, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజ య్‌బాబు, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఓబి నాగరాజు, పట్టణ కార్యదర్శి వెంకన్న, అధ్యక్షులు భీమేష్, జిల్లా సమితి సభ్యులు బికెఎంయు నియోజకవర్గ నాయకులు కొత్తూరు గంగన్న, మునియప్ప, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, రైతుసంఘం కార్యదర్శి ఎల్లప్ప, ప్రజా నాట్యమండలి నాయకులు శివరాముడు, ఇన్సప్ కమిటీ నాయకులు వలి తాయన్న, నూరిలు పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఐ, ప్రజాసంఘాల ఆద్వర్యంలో సోషలిస్టు రాజ్య స్థాపికుడు కామ్రేడ్ వీఐ లెనిన్ శత వర్ధంతి స్థానిక సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి కల్లుబావి రాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం లెనిన్ చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## నందీశ్వర స్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి21, ప్రభాతవార్త:** లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు త్రయేదశి రోజున దేవస్థానసేవగా (సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది. ప్రదోశకాలంలో అనగా సాయంసం ధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజను జరిపించబడింది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహించారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది. తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

## నాక్ శిక్షణ కేంద్రం ప్రారంభం

**ఆదోని, జనవరి 21, ప్రభాతవార్త:** పట్టణంలోని ఎంపిపి స్కూల్, టీచర్స్ కాలనీ, స్కిల్ హబ్ నందు మంగళవారం నాక్ శిక్షణ కేంద్రం ప్రారంభించినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఆనంద్‌రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఏపి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్తంగా కేంద్ర ప్రభుత్వ పథకం సంకల్ప్ ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ తరగతుల్లో భాగంగా మంగళవారం వ్యాపార నిర్వహణ శక్తి సామర్థ్యాలు, ఔత్సాహిక, పారిశ్రామికవేత్తగా ఎదగడానికి కావాల్సిన మెళకువలు, వ్యాపారం చేసుకోవడానికి కావాల్సిన విధివిధానాలు, వ్యాపార అభివృద్ధి అనే అంశాలపై ఈడిపి శిక్షకులు రామాంజనేయులు, రాజశేఖర్‌లు అవగాహన కల్పించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాక్ సెంటర్ ఇంచార్జ్ బిజి ఉలిగన్న, నిరుద్యోగ యువతీ, యువకులు, నాక్ సిబ్బంది పాల్గొన్నారు.

## గోసంరక్షణ,నిత్యన్నదాన వితరణ పథకంనకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి21, ప్రభాతవార్త:** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోసంరక్షణ పథకానికి సికింద్రబాద్ వాస్తవ్యులు ఎన్. సూర్యరావు కుటుంబ సభ్యులు రూ.1,00,101/-ల విరాళంను, అదే విధంగా నిత్యఅన్నదాన వితరణ పథకంనకు సికింద్రబాద్ వాస్తవ్యులు స్వరాజ్యలక్ష్మి కుటుంబ సభ్యులు రూ.1,00,101/-ల విరాళమును మంగళ వారంనాడు ఇరువురు దాతలు పర్యవేక్షకురాలు టి.హిమబిందుకు అందజేసారు. విరాళం అందజేసిన దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

## మధ్యాహ్నభోజన పథకం తనిఖీచేసి ఎంపీడిఓ

**వెలుగోడు, జనవరి 21, ప్రభాతవార్తః** వెలుగోడు పట్టణంలోని గండిపేటలోని ప్రాథమిక పాఠశాల మధ్యాహ్నభోజన పథకాన్ని మంగళవారం ఎంపీడిఓ మదుసూధన్‌రెడ్డి తనిఖీచేశ

# విశాఖ ఉక్కు కార్మాగారానికి పునర్‌వైభవం తీసుకురావడంలో చంద్రబాబు ఎనలేని కృషి..!

**- టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్**

**ఆలూరు, జనవరి 21, ప్రభాతవార్త**

ఆంధ్ర రాష్ట్రానికి మణిహారమైన విశాఖ ఉక్కు కార్మాగారం పునరుజ్జీవనానికి, కేంద్రప్రభుత్వం అందించిన ఆర్థిక ప్యాకేజీ వెనుక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పట్టుదల, కృషి ఎంతో ఉందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కేసుల మాఫీ కోసం జగన్‌రెడ్డి ఢిల్లీ పెద్దల చుట్టు తిరిగితే వైసిపి ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసాన్ని, రాష్ట్ర వినాశనాన్ని సరిచేసేందుకు చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పిస్తున్నారన్నారు. ఆంధ్రుల హక్కుని జగన్‌రెడ్డి తన స్వార్థం కోసం అమ్మకానికి పెడితే అదే హక్కుని కాపాడేందుకు చంద్రబాబు అహర్నిషలు శ్రమించారనేది ముమ్మాటికి వాస్తవన్నారు. ఉత్తరాంధ్రకే గాక యావత్ ఆంధ్ర రాష్ట్రానికి మణిహారం విశాఖ కార్మాగారమని, వేలాది మంది తెలుగోళ్లు కలిసి విరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ గతంలో మాదిరి కార్యకలాపాలు కొనసాగించాలంటే కనీసం రూ.18వేల కోట్ల వరకు సాయం అవసరమని గతంలో రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎంపి భరత్‌లు విన్నవించారని వారు కోరిన కొద్దిరోజులకే కేంద్రం ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద, జీఎస్‌టి చెల్లింపుల కోసం రూ.500కోట్లు, ముడిసరుకుకు సంబంధించి బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాల చెల్లింపునకు రూ.1150కోట్లు మొత్తం రూ.1650కోట్లు రెండు విడతల్లో కేంద్రం అందించిందన్నారు. ఆ తర్వాత సిఎం చంద్రబాబు మరలా కేంద్రంతో సంప్రదింపులు జరిపిన మీదట తాజాగా కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రూ.11440కోట్ల ఆర్థిక సాయం ప్రకటించడం నిజంగా అభినందనీయమన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్‌రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలని సిఎం చంద్రబాబు అహర్నిషలు శ్రమిస్తున్నారన్నారు. అప్పుడు నష్టాలో కాపాడింది..నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో నుంచి ప్లాంట్‌ను గట్టెక్కించింది సిఎం చంద్రబాబేనని అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఆయన పార్టీ కేవలం ఉనికి కోసం, రాజకీయ ప్రాపకం కోసం చేసే దుష్ప్రచారాన్ని ప్రజలు ఎప్పటికీ నమ్మరని వైకుంఠం శివప్రసాద్ తెలిపారు.

# నంద్యాలను స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దండి : జిల్లా కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల, జనవరి 21, ప్రభాతవార్త ప్రతినిధిః**

జిల్లాలో పారిశుద్ధ్య కార్యక్రమాలు మొక్కుబడి రీతిలో కాకుండా ముమ్మరంగా చేపట్టి నంద్యాల జిల్లాను స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి చెత్త సంపద తయారీ కేంద్రాలు, సామూహిక మరుగుదొడ్ల కాంప్లెక్సులు తదితర పారిశుద్ధ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా పంచాయతీ అధికారి జమీవుల్ల, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లాను స్వచ్ఛ జిల్లాగా చూపించేందుకు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో సాధించాలని పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో ఇంటింటి నుండి సేకరించిన చెత్తను తడి, పొడి చెత్తగా విభజించి చెత్త నుండి సంపద వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త సంపద తయారీ కేంద్రాలు వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు పూర్తిస్థాయి శ్రద్ధ పెట్టి సంపూర్ణ పారిశుధ్యంపై దృష్టి సారించాలన్నారు. కొత్తపల్లి, సిరివెళ్ల, పాములపాడు, బండి ఆత్మకూరు మండలాలలో క్లోరినేషన్, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు శుభ్ర పరచడం తదితర పారామీటర్లలో వెనుకబడి ఉన్నారని పనితీరు మెరుగుపరచుకొని ప్రగతి చూపించకపోతే ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ విజన్ ను దృష్టిలో ఉంచుకుని ఈఓఆర్డీలు శ్రద్ధతో పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరం చేయాలన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టకుండా అంకెల గారతో మభ్యపెడితే ఊరుకునేది లేదన్నారు. జిల్లాలో 417 సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి గాను 192 పూర్తి అయ్యాయని, ఇంకా ప్రారంభించని 167, వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న సామూహిక మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలన్నారు. పూర్తి అయిన సామూహిక మరుగుదొడ్లను తాను స్వయంగా తనిఖీ చేస్తానని కలెక్టర్ తెలిపారు. అలాగే మంజూరైన సోకు పిట్ల నిర్మాణాలకు కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 6000 రూపాయల యూనిట్ కాస్ట్ తో వ్యక్తిగత సోక్ పిట్ల నిర్మాణాల ప్రతిపాదనల మేరకు మంజూరు చేస్తామన్నారు.

# సి.యం.చంద్రబాబు కృషితోనే ఉక్కు పరిశ్రమకు ఆర్థిక భరోసా

**- నంద్యాల ఎం.పి.డా.బైరెడ్డి శబరి**

**నంద్యాల, హాస్పటల్, జనవరి 21, ప్రభాతవార్త:**

ఉత్తరాంధ్రకే గాక యావత్ ఆంధ్ర రాష్ట్రానికి మణిహారం విశాఖ క్కు కర్మాగారమని, వేలాది మంఇ తెలుగువారు కలిసి పోరాటాలు చేసి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ అని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే ఉక్కు పరిశ్రమకు ఆర్థిక భరోసా వచ్చిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్.బైరెడ్డి శబరి ఓ ప్రకటనలో తెలిపారు. ఉక్కు పరిశ్రమను పునరుజ్జీవింప జేయడానిక కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాల సహకారం అంధిస్తున్నదని తెలిపారు. నాపై ఉన్న కేసుల నుంచి నాకు వముక్తి కల్పించండని, కావాలంటే మా రాష్ట్రాన్ని తాకట్టు పెడతానని గత ముఖ్యమంత్రి వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి ఢిల్లీ వెళ్ళేవారని, నేడు అందుకు భిన్నంగా సి.ఎం.చంద్రబాబు ఢిల్లీ వెళ్ళి వస్తున్నారన్నారు. సి.ఎం.వెళ్ళిన ప్రతిసారి ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెబుతునే ఉందని, నేడు ఆర్థిక సంక్షోభంలో పూడుకొని పోయిన విశాఖ ఉక్కు ప్లాంట్ కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థి ప్యాకేజిని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవమారాల క్యాబినెట్ కమిటీ ఆమోద ముద్ర వేసిందని ఆమె తెలిపారు. విశాఖ ఉక్కును ప్రైవేట్ పరం చేయాలి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలని సి.ఎం.చంద్రబాబునాయుడు ఆహార్నిశలు శ్రమిస్తున్నారని ఆమె తెలిపారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యం ఉన్న విశాఖ ప్లాంట్‌ను గత వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయిందని, కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖుక్కు పరిశ్రమపై ఉమ్మడి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎం.పి.తెలిపారు.

# చదువుల తల్లి సరస్వతి ఆలయ అభివృద్ధిని అడ్డుకుంటే సహించేదిలేదు

**: రాష్ట్రంలో ఏకైక ఆలయం కొలనుభారతి పుణ్యక్షేత్ర అభివృద్ధికి కృషి**

**: రూ.1.20కోటిలతో త్వరలో అభివృద్ధి పనులు కొనసాగిస్తాం: ఎంఎల్ఏ జయసూర్య**

**ఆత్మకూరు, జనవరి21, ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏకైక చదువుల తల్లి సరస్వతి ఆలయం నందికొట్కూరు నియోజకవర్గంలో ఉండడం నా అదృష్టమని నియోజకవర్గ ఎంఎల్ఏ జయసూర్య పేర్కొన్నారు. మంగళవారం కొలనుభారతి పుణ్యక్షేత్రంలో పిబ్రవరి 2వతేదిన జరగబోయో వసంత పంచమి వేడుకలకు అన్నిశాఖల అధికారులతో కలసి ముఖ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ అభివృద్ధి వసంత పంచమి వేడుకలకు హాజరయ్యే భక్తులకు మౌళిక సదుపాయాలపై సమీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్ఏ జయసూర్య మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతి ఆలయ అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే సహించేదేలేదని అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. నా నియోజకవర్గంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ఆలయాల అభివృద్ధికి నేను ఎప్పుడు ముందుంటానని తెలిపారు. నల్లమలలో వెలసిన కొలనుభారతి దేవి ఆశీస్సులతో ఆలయ అభివృద్ధికి అన్ని విదాలుగా సహాయ సహకరాలు అందిస్తానని వివరించారు. ముఖ్యంగా ఆలయ పరిసరాలను పర్యవేక్షణ చేసి మంచినీటి వసతులు విద్యుత్, భక్తాదులకు కావాల్సిన రహదారి మార్గాలు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా శ్రీకారం చుట్టబోతున్నామని తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం రూ.1.20కోటి నిధులు మంజూరు అవుతున్నాయని, నిధులతో ఆలయ ప్రాంగాణంలో 3మంచినీటి బోర్లు, విద్యుత్ స్థంబాలు, అమ్మవారి ఎదురుగా ఉన్న కళ్యాణ మండపం, ఇతర మౌళిక సదుపాయాలకు ఈ నిధులు ఖర్చు చేయబోతున్నట్లు సమీక్ష సమావేశంలో తెలియజేశారు. త్వరలోనే జరగబోయో అమ్మవారి జన్మదిన వేడుకల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున్న జరుగుతున్న వసంత పంచమి వేడుకలకు అధికారులు ఎక్కడైన తప్పిదాలు చేస్తే చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. కొలనుభారతి క్షేత్రంలో జరిగిన సమావేశానికి గైర్హాజరైన ఆర్‌అండ్‌బి, విదు ్యత్‌శాఖ అధికారులకు మెమోలు జారీ చేయాలని ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి నాగజ్యోతికి ఎంఎల్ఏ ఆదేశాలు జారీచేశారు. వసంత పంచమి వేడుకలపై అధికారులు ప్రతిరోజు ఏశాఖ ఏ పనులు చేపడుతుందనే వివరాలు తమ దృష్టికి తీసుకోని రావాలని తెలియజేశారు. భక్తులకు అన్ని విదాలుగా కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా చొరవ తీసుకుంటామని ఎంఎల్ఏ జయసూర్య అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయశాఖ ఇంచార్జీ కమీషనర్ మోహన్‌కుమార్, మండల తహశీల్దార్ ఉమారాణి, ఎంపిడిఓ మేరి, ఆలయ కమిటి చైర్మన్, గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, టిడిపి మండల సీనియర్ నాయకులు నారపురెడ్డి, ఎస్ఐ కేశవ, అగ్నిమాపకశాఖ అధికారి బీముడు నాయక్, వెలుగు ఎపిఎం పుల్లయ్య, పలుశాఖల ధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుప్రమాద బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి

**వెల్దుర్తి, జనవరి21, ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాద బాధితులను మంగళవారం పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి వ రామర్శించారు. వెల్దుర్తి మండలం పుల్లగుమి మ్మ గ్రామానికి చెందిన రవిశెట్టి సతీమణి రమణమ్మ ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడి కర్నూలు ఓమ్ని వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి వైద్యశాలకు చేరుకొని బాధితురాలిని పరామర్శించి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆమె వైద్యులను కోరారు.

# పండుగకు వచ్చాం..వెళ్తున్నాం..!

**- రోజురోజుకు పెరుగుతున్న వలసలు**

**ఆదోని, జనవరి 21, ప్రభాతవార్త**

పండుగకు వచ్చాం పండుగ అయిపోయింది ఉపాధి కోసం పట్టణం వెళ్తున్నామని గ్రామల్లో రైతులు వలసలు వెళుతున్నారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని జాలిమంచి గ్రామంలో దాదాపు 50కుటుంబాలు వలస వెళ్లారు. గ్రామాల్లో ఉపాధి పనులు చేస్తే సకాలంలో డబ్బులు అందవని అలాగే ఇక్కడ కనీస వేతనం రూ.300లు అయితే పట్టణంలో పనులకు వెళితే రోజుకు రూ.500 లు నుంచి రూ.1000లు వస్తాయని అందుకోసమే గ్రామాలను వదిలి ఉపాధి కోసం పట్టణం వైపు పరుగులు తీస్తున్నామని అన్నారు. అలాగే రైతులకు ఉపాధి కల్పించడంలో ఉపాధి హామీ అధికారులు విఫలమయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# కర్ణాటక మద్యం సరఫరా జరగకుండా చర్యలు తీసుకుంటాం

**- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ సైదుల్**

**ఆదోనిటౌన్, జనవరి21, ప్రభాతవార్త;**

కర్ణాటక మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతామని ఆదోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సీఐ సైదుల్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆదోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కౌతాళం మండలం కుంబళూరు క్యాంపులో కర్ణాటక మద్యం తరలింపుపై దాడులు నిర్వహించామన్నారు. ఇందులో కుంబళూరుక్యాంపు గ్రామానికి చెందిన ముత్యాల ప్రసాద్ అనే వ్యక్తి వద్ద నుంచి ఏడు కేసుల కర్ణాటక బీర్లు, నాలుగు బాక్సుల కర్ణాటక టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. కర్ణాటక మద్యం తరలించే వారు కానీ, అమ్మకాలు జరిపే వారిపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. రెండు కేసులకు మించితే సంబంధిత వ్యక్తుల వివరాల నివేదికను జిల్లా ఎస్పీకి పంపించి వారిని జిల్లా బహిష్కరణ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారని చెప్పారు. కర్ణాటక మద్యం తరలింపు చేయరాదని, చట్టరీత్యా నేరమని అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. వారిలో మార్పు రాకపోతే తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# సిఎం చంద్రబాబు కృషితో ఉక్కుకు ఆర్థిక భరోసా..!

**- టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు**

**ఆదోని, జనవరి 21, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషితో ఉక్కుకు ఆర్థిక భరోసా కలిగిందని టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్రకే గాక యావత్ ఆంధ్ర రాష్ట్రానికి మణిహారం విశాఖ కార్మాగారమని, వేలాది మంది తెలుగోళ్లు కలిసి విరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవింపచేయడానికి ఎన్‌డిఏ ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుందన్నారు. నాపై ఉన్న కేసుల నుంచి నాకు విముక్తి కల్పించండి కావాలంటే మా రాష్ట్రాన్ని తాకట్టు పెడతానని సిఎంగా జగన్‌రెడ్డి ఢిల్లీ వెళ్లేవాడని నేడు అందుకు భిన్నంగా సిఎం చంద్రబాబు హస్తినాకు వెళ్లి వస్తున్నారన్నారు. సిఎం చంద్రబాబు హస్తినా పర్యటనకు వెళ్లి వచ్చిన ప్రతీసారి ఏపికి కేంద్రం గుడ్ న్యూస్ చెబుతూనే ఉందన్నారు. నేడు ఆర్థిక సంక్షోభంలో పూడుకుపోయిన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడేందుకు రూ.11,440కోట్లు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినేట్ కమిటీ ఆమోద ముద్ర వేసిందని ఇది శుభసూచికమన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్‌రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలని సిఎం చంద్రబాబు అహర్నిషలు శ్రమిస్తున్నారన్నారు. ఉక్కు కార్మాగారానికి రికార్డు స్థాయిలో లాభాలు వచ్చేలా తెదేపా ప్రభుత్వం కృషి చేయడం జరిగిందని 2002లో అప్పటి కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొనడం జరిగిందన్నారు. అప్పుడు నష్టాలో కాపాడింది..నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో నుంచి ప్లాంట్ ను గట్టెక్కించింది చంద్రబాబేనని తప్పుడు కూతలతో వైసిపి ఎంత దుష్ప్రచారం చేసినా వారి మాటలను వినే పరిస్థితుల్లో ప్రజలు లేరని ఆయన పేర్కొన్నారు.

# అమ్మాయిలు చదువులు క్రీడాల్లోనే కాదు అన్ని రంగాలలో రాణించాలి

**: ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి**

**గోనెగండ్ల జనవరి 21 ప్రభాతవార్త :**

అమ్మాయిలు చదువులు, క్రీడాలలోనే కాకుండా ప్రస్తుతం అన్ని రంగాలలో రాణించాలని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి కోరారు. మంగళవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని కస్తూరిబా బాలికల పాఠశాలను ఆయన సందర్శించారు. గోనెగండ్ల కస్తూరిబా పాఠశాలలో ఇంటర్‌మీడియట్ చదువుతున్న రాజేశ్వరి ఇటీవల మహారాష్ట్రలోని నాంథేడ్ జిల్లాలో జాతీయ స్థాయిలో బేస్‌బాల్ పాల్గొని తన ప్రతిభను చాటింది. ఈ విషయం తెలుపుకున్న ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి గోనెగండ్లలో రాజేశ్వరి చదువుతున్న పాఠశాలకు వచ్చి రాజేశ్వరికి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆడపిల్ల పుట్టగానే బయపడే నేటి సమాజంలో ఈలాంటి అమ్మాయిలను చూసి మిగత అమ్మాయిలు కూడా క్రీడాలలో, చదువులలో రాణించాలన్నారు. వారికి తల్లిదండ్రులు తగిన ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు. ఈ అమ్మాయిలు మంచి క్రీడాకారులుగా ఎదగాలంటే ఆర్థిక ఇబ్బందులు ఉంటాయి కావున ఈవిషాయని సంబంధిత మంత్రి, అలాగే సీఎం దృష్టికి తీసుకు వెలతానని పార్థసారథి తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో బాలురికన్న బాలికలే ఎక్కువగా విజయాలు సాధిస్తున్నారని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సీఐ గంగాధర్, విద్యావతి, బీజేపీ నాయకులు గద్వాల రవినాయుడు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలూరు తెదేపా ఇంచార్జ్‌గా వీరభద్రగౌడ్‌నే కొనసాగించాలి

**- తెదేపా మండల నాయకులు హెబ్బటం వన్నూరప్ప**

**ఆలూరు, జనవరి 21, ప్రభాతవార్త**

ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్‌గా వీరభద్రగౌడ్‌నే కొనసాగించాలని తెదేపా మండల నాయకులు, మాలమహానాడు జిల్లా కార్యదర్శి హెబ్బటం వన్నూరప్ప అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆలూరు ఇంచార్జ్ వీరభద్రగౌడ్ అని ఇందులో ఎటువంటి అనుమానాలకు తావులేదని ఎవరో కొందరు గిట్టని వారు ఇంచార్జ్ ఆయన కాదు అధికార ప్రకటన రాలేదని అంటున్నారని ఏ పార్టీ స్థాపించిన ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓడిన వారే ఇంచార్జ్‌గా బాధ్యతలు తీసుకునే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారని వీరభద్రగౌడ్ ఇంచార్జ్ కాదని అసత్య ప్రచారం చేస్తున్న వారు గతంలో 2014 ఎన్నికల్లో ఇంచార్జ్ వీరభద్రగౌడ్ కింద ఉన్న వారే ఆయన సారథ్యం కింద పనిచేసిన వారే 2019ఎన్నికల్లో కోట్ల సుజాతమ్మ ఓడినా ఇంచార్జ్‌గా కొనసాగారన్నారు. 2024లో వీరభద్రగౌడ్‌కి ఆలూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా టికెట్ కేటాయించారని కానీ నియోజక వర్గంలో గ్రూపు తగాదాల వల్ల స్వల్ప మెజార్టీతో ఓటమి చెందారన్నారు. అప్పటి నుంచి కొంతమంది ఇంచార్జ్ నువ్వా-నేనా అంటూ నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తలను మభ్య పెడుతున్నారని ఏ నియోజకవర్గంలోనైనా ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరైతే ఓటమి చెందుతారో వారినే నియోజకవర్గ ఇంచార్జ్‌గా కొనసాగుతారని ఇది అందరికి తెలిసిన సత్యమేనని కానీ కొంతమంది నాయకులు తమ స్వార్థం కోసం కష్టపడిన కార్యకర్తలు అయోమయంలో ఉన్నారని నియోజక వర్గంలోని పార్టీ కార్యాలయాల్లో ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు.

# విశాఖ ఉక్కు అభివృద్ధి చంద్రబాబుతో సాధ్యం

**- ఎమ్మెల్యే జయసూర్య**

**కొత్తపల్లె, జనవరి 21, ప్రభాతవార్తః**

విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని నందికోట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే జయసూర్య అన్నారు. మంగళవారం ఆయన పెద్దగుమ్మడాపురంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల్లో వైసీపీ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో హామి ఇచ్చిన బాబు నిలబెట్టుకునేందుకు అహోరాత్రులు కష్టపడి కేంద్రం నుండి రూ.11,440 కోట్ల రివైజ్ ప్యాకేజి తెప్పించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ నారపురెడ్డి, టిడిపి నాయకులు రామకృష్ణారెడ్డి, రహిం ఖాన్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నష్టం కల్గించం.. నీళ్లు పారించుకోండి

**- అటవీభూములకు ఇబ్బందులు కల్గించవద్దు**

**నంద్యాల, జనవరి 21, ప్రభాతవార్త ప్రతినిధిః**

నంద్యాల, మహానంది, బండిఆత్మకూరు గ్రామాలకు చెందిన రైతులకు నష్టం కల్గించం అటవీభూములకు ఇబ్బందులు కలిగించకుండా నీళ్లు పారించుకోవచ్చని ఆటవీశాఖ అధికారులు సానుకూలంగా స్పందించారని సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు. హైవే సమీపంలోని ఫారెస్టు కంజర్వేటర్ కార్యాయలంలోని ఆటవీ సంరక్షణ అధికారి కృష్ణమూర్తితో రైతులు పడుతున్న ఇబ్బందులపై చర్చించారు. అటవీ భూములకు ఇబ్బందులు కలిగించకుండా పైపులు కనిపించేవిధంగా ఏర్పాటుచేసుకోవాలని రైతులకు ఇబ్బందులు కలిగించమని పేర్కొన్నారు. ఈసందర్భంగా తులసిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ నంద్యాల, మహానంది, బండిఆత్మకూరు ప్రాంతాల్లో కొందరు రైతులు పట్టాభూములకు తెలుగుగంగ నుంచి పైపులు వేసుకొని నీటిని పారించుకునేవారన్నారు. ఇటీవల కొందరు ఫారెస్టు అధికారులు పైపులను తొలగించడంతో రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు. రైతులకు నీరు లేకపోతే చాలనష్టపోతారని అటవీసంరక్షణ అధికారి దృష్టికి తీసుకువచ్చామన్నారు అటవీభూముల్లో కొందరు రైతులు భూమిలోపల పైపులైన్లు అనుమతులు లేకుండా వేయడంతో తొలగించామని రైతులకు ఇబ్బందులు లేకుండా అటవీభూముల్లో పైపులైన్లు కనిపించేవిధంగా రైతులు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారన్నారు. తెలుగుగంగ నుండి నీరు పారించుకునే రైతులు అధికారులకు ఇబ్బంది లేకుండా భూమిపై పైపులు వేసుకోవాలన్నారు. రైతన్నల సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు.

# ఆత్మకూరు పురపాలక సంఘంలో మారుతున్న రూపురేఖలు

**: మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు రాకతో అభివృద్ధి**

**: డిజిటల్ లైటింగ్ విద్యుత్ కాంతులతో ఐలవ్‌యు ఆత్మకూరు బోర్డు**

**: మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్ హర్షం**

**: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో అభివృద్ధి**

**ఆత్మకూరు, జనవరి21, ప్రభాతవార్త:**

పురపాలక సంఘం అభివృద్ధిలో రోజు రోజుకు అభివృద్ధి పథాకంలో ముందుకు వెళ్తూందని చెప్పవచ్చు. కరూన్లు - గుంటూరు జాతీయ రహదారిపై విద్యుత్ డిజిటల్ కాంతులతో కొంత హంగులతో రూపు దిద్దుకుంటున్న ఆత్మకూరు పురపాలక సంఘానికి మరో కొత్త డిజిటల్ విద్యుత్ కాంతులతో ఐలవ్‌యు ఆత్మకూరు అని బోర్డును ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేయడంపై మంగళవారం పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, పురపాలక సంఘం కమ